


ఈకాలం
THE HONEST TELUGU DAILY






Good News

## వెహికల్ రిజిస్ట్రేషన్ ఇక షోరూమ్ లోనే..

# నేటినుంచి అమలు!



ఆదిలాబాద్ ఉపరవాణా కమిషనర్ రవీందర్ కుమార్

**ఆదిలాబాద్ ఉపరవాణా కమిషనర్ రవీందర్ కుమార్**

ఈకాలం, ఆదిలాబాద్ : కొత్తగా కొనుగోలు చేసేవారి వెహికల్ రిజిస్ట్రేషన్ కోసం ఇక ఆర్టిఓ కార్యాలయానికి రావలసిన అవసరం లేదు.. షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసేందుకు రవాణాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. వాహనాలు కొనుగోలు చేసేవారి వ్యక్తిగత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 24 నుంచి డీలర్ పాయింట్ వద్దనే పూర్తి చేయనున్నట్లు ఆదిలాబాద్ ఉప రవాణా కమిషనర్ రవీందర్ కుమార్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల వాహనదారులకు సమయం ఆదా అవడంతో పాటు, ఆర్టీఓ కార్యాలయాల్లో ఉండే రద్దీ కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడమే దీని ప్రధాన లక్ష్యమని తెలిపారు.




# తెలంగాణాలో బీజేపీదే భవిష్యత్తు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్





ఈకాలం, ఆదిలాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దే అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆదిలాబాద్ లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు పై తీసుకోవాల్సిన కార్యచరణ పై చర్చించారు. ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికలపై జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. పార్టీ నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ప్రజలు బీజేపీ నాయకత్వంపై విశ్వాసంతో ఉన్నారన్నారు. 49 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, ఘటిక క్రాంతి, రాజు,మాధవరావు, వేద వ్యాస్ నాయకులు పాల్గొన్నారు.

# జనసేనలో యువతకే పట్టం!

ఈకాలం | ఆదిలాబాద్

## జనసేన రాష్ట్ర నాయకులు మాయ రమేష్

ఈకాలం, ఆదిలాబాద్ : స్వేచ్ఛగా రాజకీయాల్లో రాణించాలంటే జనసేన పార్టీ ఒక్కటే వేదిక అని జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ హాక్ కమిటీ సభ్యుడు మాయ రమేష్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో స్థానిక భజరంగ్ పంక్షన్ హాల్ లో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయయానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆవుల సాగర్, శ్రీరాం అనిల్ కుమార్, పర్వతనేని శ్రీనివాస్,సాయిరి వినయ్, అల్వాల సంతోష్, చింతవర్ సందీప్,జక్కుల కార్తీక్,భూపతి వివేక్, కన్నాజి సుధాకర్ ,రజనీకాంత్ ,రాము, రవి, ధీరజ్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆదిలాబాద్ జనసేన నేతలు





# కేవీ విద్యార్థులకు.. క్విజ్ పోటీలు!

ఈకాలం, ఆదిలాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకమైన ఇంటరాక్టివ్ కార్యక్రమం, పరీక్షా పే చర్చ (పిపిసి) 9వ ఎడిషన్ లో భాగంగా ఆదిలాబాద్ పట్టణం లోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం క్విజ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. 6 నుండి 8 వ తరగతి వరకు విద్యార్థుల కు"ఆపరేషన్ - సింధూర్ - ఒక వీరగాథ" అనే మాడ్యూల్ మీద,9 నుండి 12 వ తరగతులకు "ఆపరేషన్ - సింధూర్- ఆత్మగౌరవం కోసం సాహసిక ఎదురు దాడి" అనే మాడ్యూల్ పైన నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 11 పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభని కనబరిచారు.కేంద్రీయ విద్యాలయ ఇంచార్జి ప్రిన్సిపల్ అశోక్ అటుకపురం ఈ పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందచేశారు.



# గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

## - గోమాత సేవా సమితి

ఈకాలం ఆదిలాబాద్ : భారతదేశంలో గోవును దేవతలతో సమానంగా పూజిస్తారని, ఈ నేపథ్యంలోనే జాతీయ జంతువుగా గుర్తించాల్సిన అవసరం ఉందని గోమాత సేవా సమితి గౌరవ అధ్యక్షులు బారే శ్రీధర్, అధ్యక్షులు గణేష్ వర్మ తెలిపారు. ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడారు. గోవును జాతీయ జంతువుగా గుర్తించే దిశగా తాము చేస్తున్న కృషిలో యువత పాలుపంచుకోవాలని కోరారు. రానున్న వేసవికాలం దృష్ట్యా రోడ్లపై ఉండే గోవులకు సొసైటీ ఆధ్వర్యంలో తాగునీరు, పచ్చిగ్రాసం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతివాడులో నేటి తొట్టెలను పెట్టి నీటిని అందుబాటులో ఉంచుతామన్నారు. ఇందుకు ఆయా వార్డు ప్రజల సహకారం అందించాలని కోరారు. కోశాధికారి కొమ్ము కృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ కోట వారి సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శి దారట్ల హర్షవర్ధన్, ఉపాధ్యక్షులు కురుమ శెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రిక్షాకాలనీని అభివృద్ధిచేస్తా!

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్





ఈకాలం ఆదిలాబాద్ : పట్టణంలోని రిక్షాకాలనీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. కాలనీలోని రోడ్లు, మురికి కాలువల పనులు ప్రారంభమయ్యాయి. అనంతరం రిక్షాకాలనీ రామ మందిరంలో వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి సూర్య ఏర్పాటు చేసిన సత్యనారాయణ వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శివ, గంగాధర్, సుభద్రబాయి తదితరులు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkajgiri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149